విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 25, ఆగష్టు-2024 4 పేజీలు

ఘనంగా వెంగయ్య స్వామి ఆరాధన మహోత్సవం

విశాలాంధ్ర -అనంతసాగరం : భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు అనంతసాగరం మండల కేంద్రంలో శనివారం ఘనంగా జరిగినాయి. తెల్లవారు జాము నుండి ఆలయంలో సుప్రభాత సేవ, అభిషేకం, హారతి, పల్లకి సేవ, ప్రసాద వినియోగం నిర్వహించారు. ఆరాధన ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని శోభాయ మానంగా తీర్చిదిద్దారు. ఆలయం ముందువైపు, లోపల ప్రత్యేక పూలమాలతో అలంకరించారు."ఓం నారాయణ... ఆదినారాయణ" నామస్మరణతో ఆలయం పులకించింది. ఈ సందర్భంగా బృంగి కోటేశ్వరరావు బృందం ఒంగోలు వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గాడి సుధాకర్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ఆధ్యాత్మికానందం పొందారు.

జిఎస్‌టి పన్ను చెల్లింపు విధానంతో మెరుగైన సత్ఫలితాలు

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు : భారత ప్రభుత్వం ఒకే దేశంఒకే మార్కెట్ఒకే పన్ను విధానం పేరుతోఅమలుచేస్తున్నగూడ్స్ సేల్స్ ట్యాక్స్ (జిఎస్‌టి)తో పన్ను చెల్లింపు విధానంతో మెరుగైన సత్ఫలితాలు అంది పుచ్చుకుంటున్నట్లు సెంట్రల్ జిఎస్‌టి ఏ.పి. కమిషనర్ (ఆడిటింగ్ వింగ్) పి.ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. జిఎస్‌టి పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి ఏడు వసంతాల సందర్భంగా సాధించిన ప్రగతి, భవిష్యత్ కార్యాచరణపై శనివారం నగరంలోని ఓ హోటల్‌లో చాంబర్ ఆఫ్ కామర్స్, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా నెల్లూరు బ్రాంచి సంయుక్తంగా సెమినార్‌లో నిర్వహించింది.ఈ సం దర్భంగా కమిషనర్‌ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఒకేవిధమైన గూడ్స్ సేల్స్ ట్యాక్స్ (జిఎస్‌టి) విధానాన్ని భారతప్రభుత్వం ప్రవేశపెట్టిం దన్నారు. జిఎస్టీ విధానం రాక ముందు కేవలం 70లక్షలు మాత్రమే పన్నుచెల్లింపు దారులుదేశంలో వుంటే ప్రస్తుతం ఆ సంఖ్య రెట్టింపు అనగా 1.40 కోట్లకు చేరడం జిఎస్టీ విధానం ద్వారా సాధించిన ఫలితంగా ఆయన చెప్పారు. అలాగే జిఎస్టీ విధానం ద్వారా పన్ను చెల్లింపు దారుల సంఖ్య పెరగడంతో సరాసరి14.5శాతంగా వున్న పన్నుమొత్తం11.5శాతంగా తగ్గి పన్ను చెల్లింపుదారులపై భారం తగ్గిందన్నారు.జిఎస్టీ రిజిస్ట్రేషన్ విధానం కూడా చాలా సరళీకృ తమైందన్నారు. వేగంగా జిఎస్టీ లైసెన్సులను మంజూరు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. దేశంలో 1200 రకాల వస్తువులు, 500 రకాల సేవల ద్వారా జిఎస్టీ పన్ను వసూలు అవుతుందని ఆయన చెప్పారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా రానున్న ఐదేళ్లలో జిఎస్టీ విధానం ద్వారా మరింత ఎక్కువమంది వ్యాపారులు, సంస్థలను సులభతర విధానంలో పన్నులు చెల్లించేలా,పన్నుచెల్లింపుదారుల సంఖ్యనుపెంచి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగాతమశాఖపని చేస్తుం దని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన రోడ్లు, బ్రిడ్జిలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఇతర మౌలిక సదుపాయాలు, ప్రజల ఆర్థికస్థితి గతులను మెరుగు పరిచే సంక్షేమ పథకాల అమలులో జిఎస్టీద్వారా ప్రజలు చెల్లించిన మొత్తంప్రధానభూమికపోషిస్తుందని ఆయన వివరించారు. ఇటీవలకేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికిఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు 65వేలకోట్లు, అమరావతి రాజధాని నిర్మా ణానికి 15వేల కోట్లు, పోలంవరం అభివృద్ధికి రూ.10వేల కోట్లను కేటాయించిందని, ఈ డబ్బు అంతా కూడా జిఎస్టీ ద్వారా వసూలైం దేనని, వ్యాపారులు, ప్రజల నుంచి వసూలు చేస్తున్న ప్రతి రూపాయిను కూడాప్రజలకే ఖర్చుపెట్టేందుకుప్రభుత్వాలు జిఎస్టీ పన్నువిధానాన్ని మరింత సులభతరంచేస్తున్నట్లుఆయన చెప్పారు.వ్యాపారాలందరూ జిఎస్టీవిధానంద్వారాసకాలంలో కచ్చితమైన పన్నులు చెల్లిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనం తరంపలువురుఆడిటర్లు అడిగిన ప్రశ్నలను కమిషనర్ విపులంగాని వృత్తిచేశారు. పలువురుఆడిటర్లు,వ్యాపారవేత్తలు కమిషనర్ ఆనంద్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. అర్థవంతంగా సాగిన ఈ చర్చా వేదికలో నెల్లూరు ఆడిట్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్. ఉషాకిరణ్, చాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ సిహెచ్ యువ రాజేష్, డైరెక్టర్ కె గురుబ్రహ్మం, దాసా లక్ష్మీ నారాయణ, నెల్లూరు ఆడిట్ సర్కిల్ సూపరింటెండెంట్లు మల్లెల శ్రీనివాసరావు, ఎన్.జైనేంద్ర కుమార్, ఎన్ మార్కండేయతదితర సూపరింటెండెంట్స్, ఇన్స్‌పెక్టర్లు, ఆడిటర్లు, వ్యాపారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పశువుల తరలింపు..!

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రోడ్లపై సంచరిస్తున్న పశువుల తరలింపు ప్రక్రియ కొనసాగుతోంది. శుక్రవారం నుంచి ఈ కార్యక్రమం చేపట్టారు. నగరంలోని రోడ్లలో పశువులు, విచ్చలవిడిగా సంచరిస్తూ అక్కడే తిష్టవేసి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. దీంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ , కమిషనర్ సూర్య తేజ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లారు. దీంతో వారు స్పందించి నగరంలో రోడ్లపై సంచరిస్తున్న పశువులను గోశాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో నెల్లూరు నగరపాలక సంస్థ పశు వైద్యుడు మదన్ మోహన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నగరంలో రోడ్లపై సంచరిస్తున్న పశువులు ఆవులను గోశాలకు తరలించే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ నేపద్యంలో శనివారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్లపై సంచరిస్తున్న పశువులను గోశాలకు తరలించారు. వెటర్నరీ వైద్యులు మదన్మోహన్ ఆధ్వర్యంలో రెండు బృందాలు పశువుల తరలింపు ప్రక్రియలో పాల్గొంటున్నాయి. శనివారంకొత్తూరు, పద్మావతి సెంటర్, ఎస్పీ ఆఫీసు, కలెక్టర్ ఆఫీస్ వద్ద రోడ్లపై సంచరిస్తున్న 12 పశువులను కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డు గోశాలకు తరలించారు.ఈ సందర్భంగా పశు వైద్యుడు మదన్ మోహన్ మాట్లాడుతూ మంత్రి నారాయణ, కమిషనర్ సూర్య తేజ ఆదేశాల మేరకు నగరంలోని రహదారుల్లో సంచరిస్తున్న పశువులను గోశాల కు తరలిస్తున్నామని పేర్కొన్నారు. యజమానులు వారి పశువులను రోడ్లపైకి వదలొద్దని వెటర్నరీ వైద్యులు మదన్మోహన్ విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్‌ను కలిసిన గణేష్ ఉత్సవ సమితి సభ్యులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సెప్టెంబర్ 7వ తేదీ వినాయక సందర్భంగా తిరిగి వినాయక చవితి ఉత్సవాలు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు పి.సత్యనాగేశ్వరరావు, పి. సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కలిసింది. గత సంవత్సరం లాగే ఈసంవత్సరం విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సింగిల్ విండో పద్ధతిన కార్పొరేషన్ పోలీసు విద్యుత్ శాఖ ఫైర్ శాఖల అనుమతి పత్రాలు అందజేయాలని కోరారు.ఇళ్లలో పూజలు నిర్వహించుకునే భక్తులు అదేరోజు గణేష్ ప్రతిమల నిమజ్జనం మహిళలు చేస్తారని ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. గణేష్ఉత్సవాల ముగింపుసందర్భంగాజరిగేశోభాయాత్ర నిమజ్జోత్సవాల కోసం అన్ని శాఖలతో సమన్వయం కోసం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసి గణేష్ఉత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు. కలెక్టర్ సానుకూలంగస్పందించి ఏర్పాట్లపై అన్ని శాఖలను అప్రమత్తం చేస్తు న్నట్లు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల విజయవంతం చేసేందుకు జిల్లాకుచెందిన ప్రజాప్రతినిధులు అధికారుల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి, మహేష్, బండి ప్రసాద్, ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, కె.వి సుబ్రమణ్యం,కొండపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వేసిన లేఅవుట్‌లకు అనుమతులు ఉన్నాయా....?

- కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూటి ప్రశ్న

విశాలాంధ్ర -కావలి : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వేసిన లేఅవుట్ లలో అనుమతులు, అక్రమాలు లేవా అని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. కావలి పట్టణంలో కావలి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండా, జాతీయ నాయకుల చిత్ర మాలిక, ఐలవ్ కావలి ప్రదేశాన్ని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఎమ్మెల్యే దగు మాటి వెంకట కృష్ణారెడ్డి వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకుని ఇలాంటి మంచి వాతావరణాన్ని ఆవిష్కరించడం మంచిదే అని, ఈ విషయంలో అనుభవజ్ఞులతో చర్చించి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకుని ఉంటే బాగుండేదన్నారు. కావలి చెందిన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను ఏర్పాటు చేయక పోవడం, ఎమ్మెల్సీలుగా సేవలు అందించిన కావలి చెందిన మధురాంతకం మాధవరావు, బీద రవిచంద్ర ఫోటోలకు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ఫోటోలను విస్మరించడం బాధాకరమన్నారు. ఎన్నికల్లో లెక్కలేనన్ని వాగ్దాలు చేసి ఎమ్మెల్యే గా గెలుపొందిన దగుమాటి వెంకట కృష్ణారెడ్డి హామీలను నెరవేర్చడానికి కృషి చేయాలే కానీ, వ్యక్తిగత కక్ష్య లు తీర్చుకోవడానికి ఎమ్మెల్యే పదవి ని వాడుకోవడం కావలి నియోజకవర్గ ప్రజలు హర్షించరని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. అధికా రాన్ని అడ్డం పెట్టుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలే కానీ, కక్ష్య సాధింపు పనులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని అన్నారు. కావలిలో అక్రమ లే అవుట్ అంటూ వైఎస్సార్‌సీపీ నాయకుల పేర్లు తో కూడిన జాబితాను విడుదల చేశారని, ఆ జాబితాలో టీడీపీ, బీజేపీ నాయకుల లే అవుట్ ల ప్రస్తావన ఎందుకు లేదని ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి ని

ప్రశ్నించారు. ఇలాంటి కక్ష్య పూరితమైన చర్యలతో వ్యాపారుల పొట్ట కొట్టమే కాక, రియల్‌ఎస్టేట్ పై ఆధారపడి బతుకుతున్న కుటుంబాలకు బతుకుదెరువు లేకుండా చేయడం దుర్మార్గమైన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కావలిలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం ను సర్వ నాశనం చేసిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఏం సాధించారని, ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారు కూడా లబోదిబోమంటున్నారని అన్నారు. కావలి పట్టణంలోని బాలకృష్ణారెడ్డి ప్రాంతంలో, రేణిగుంట, సూళ్లూరుపేటలలో లే రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసారని వాటన్నింటికీ అనుమతులు ఉన్నాయా అని ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డిని ప్రశ్నించారు.ఆయన వెంట కావలి ఎంపీపీ కొండమ్మ, వైసీపీ నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, మద్దిబోయిన వీరరఘు యాదవ్, గంధం ప్రసన్నాంజనేయులు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, కొమారి రాజు, గుడ్లూరు మాల్యాద్రి, వేగూరి చిన పుల్లయ్య, దామిశెట్టి సుధీర్ నాయుడు, షేక్ నాయబ్ రసూల్, అక్కిలిగుంట మాల్యాద్రి, తోట శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

భక్తజనంతో పోటెత్తిన మాలకొండ

24

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : అయ్యవారిపల్లి పంచాయతీలో మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ దేవస్థానమునకు రాష్ట్ర నలుమూలల నుండి కిక్కిరిసిన జనాభాతో నిండిపోయింది. వివిధ రూపాలలో రూ.ఆదాయము 13.84.259 వచ్చినట్లు మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ కేబీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు .

బోగోలులో చిల్లర నేరస్తుల హల్ చల్

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ కూడలిలోని పలుదుకాణాలలో చిల్లర దొంగలు తాళాలుపగులగొట్టి హల్ చల్ చేశారు. ఇటీవలకాలంలో రైల్వే గేటుకు పడమరవైపు ఐదు దుకాణాలలో ఇదేతరహాలో గడ్డపారతో తాళాలుపగలగొట్టి చోరీకి యత్నించిన విషయం మరువకముందే శుక్రవారంరాత్రి గుండ్లపల్లి శ్రీనివాసులు, ఎస్ కె సలీం, ఉలిచి మల్లికార్జున, ఉలిచి శ్రీనివాసులు, శంకర్ తదితరుల దుకాణాల తాళాలుపగులగొట్టి స్వల్పంగా నగదు చోరీచేశారు దుకాణాలభద్రత కొత్తవ్యక్తుల సంచారంపై నిత్యంనిఘా ఉంచేందుకు ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు బజారుకూడలిలోని స్తంభాలకు వేలాడుతూ కనిపించాయి వీటిపైపలుమార్లు పత్రికలలోకథనాలు వచ్చినప్పటికీ స్పందనలేదు జరిగినచోరీలపై వివరాలుసేకరించి విచారణ జరుపుతున్నామని బిట్రగుంట పోలీసులు తెలిపారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

36

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి ఘనంగా జరుపుకున్నారు. స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి . బాల బాలికలు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలతో సందడి చేశారు. సాంస్కృతిక సంప్రదాయాలు ప్రతిబింబించేలా పలు కార్యక్రమాలలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని అందర్నీ అలరించారు. చిన్నారులు ఉట్టి కొట్టి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ కరెస్పాండెంట్ జి ప్రభాకర్ , ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు.

జాతీయ జెండాని అవమానిస్తారా ఖబర్దార్

మాజీ ఎమ్మెల్యే పై చేవూరు సురేంద్ర విమర్శలు

విశాలాంధ్ర -కావలి :భారతీయుల గుండె చప్పుడు జాతీయ జెండాను అవమానించిన రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాటలను వెనక్కి తీసుకొని జాతి ప్రజలకు క్షమాపణ చెప్పాలి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మహాజన సైన్యం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చేవూరు సురేంద్ర చేవూరు సురేంద్ర శనివారం పేర్కొన్నారు. కావలి ఏ ఏ స్ట్రీట్ లో తన కార్యాల యంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కావలిని అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తున్న దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రజల నుండి లభిస్తున్న విశేష ఆదరణ,అభిమానం చూసి ఓర్వలేక, తట్టుకోలేక నోటికి వచ్చినట్టు మాట్లాడటం సంస్కారం కాదు. జాతీయ జెండా దగ్గర,జాతీయ జెండా గురించి మాట్లాడేటప్పుడు ఎవరైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి జాతీయ జెండా కన్నా గొప్ప విషయం,గొప్ప స్థూపం మరొకటి ఉండదని గుర్తుంచుకోవాలి అని తెలియజేశారు.కావలిని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని కావ్య క్రిష్ణారెడ్డి దృడ నిశ్చయంతో ఉండి ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తుంటే ఇలాంటి మాటలు మాట్లాడటం మంచి పద్ధతి కాదు.సెల్ఫీ పాయింట్ దగ్గర జాతీయ జెండా గురించి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలి,క్షమాపణ చెప్పాలి.ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన పైలాన్ కూల్చింది మేమే అని ఇండైరెక్ట్ గా ఒప్పుకున్నారు కాబట్టి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు సుమోటోగా తీసుకొని చర్యలు తీసుకోవాలి అని తెలుగుదేశంపార్టీ యువ నాయకులు మహాజన సైన్యం సురేంద్ర డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో లక్ష్మణ్, జగజీవన్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

పర్వీన్ భౌతిక కాయానికి నివాళు లర్పిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : సూర్య దినపత్రిక కందుకూరు నియోజకవర్గ ఆర్ సి ఇంచార్జ్ షేక్ గౌస్ బాషా సతీమణి పర్వీన్ శనివారం ఉదయం కన్నుమూశారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , పట్టణంలోని జనార్ధన కాలనీలో పర్వీన్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. గౌస్ బాషాను పరామర్శించి ధైర్యం చెప్పారు. పలువురు నాయకులు, జర్నలిస్టు సోదరులు కూడా నివాళులర్పించి గౌస్ బాషాను పరామర్శించారు.

నేడు సిపిఎం శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఉదయగిరి సీతారాంపురం వరికుంటపాడు దుత్తలూరు వింజమూరు మండలాలకు చెందిన సిపిఎం నాయకులకు కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మండల సిపిఎం కార్యదర్శి షేక్ ఫరుద్దీన్ భాష సీఐటీయూ మండల అధ్యక్షులు గడ్డం నాగేశ్వరరావు శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం పదిగంటలకు మండల స్థాయి సిపిఎం పార్టీ శిక్షణా తరగతులు జరుగుతాయని వారు తెలిపారు మండలంలోని సిపిఎం పార్టీ అనుబంధ సంస్థల నాయకులు పార్టీ కార్యకర్తలు హాజరై శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు లోని తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శనివారం సీనియర్ ఇంటర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్ డే పార్టీ ఇవ్వటం జరిగినది.ఈ కార్యక్రమానికి అధ్యాపక బృందాన్ని గణిత అధ్యాపకులు బొప్పరాజు వెంకట కాశీ రత్నం ఆహ్వానించగా కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వర రావు అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.

సెప్టెంబర్ 7వ తారీకు నుండి 15వ తారీకు వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర -కావలి :కావలి పట్టణంలోని శ్రీ కలుగోల శాంభవి దేవి ఆలయ ప్రాంగణంలో సెప్టెంబర్ 7వ తారీకు నుండి 15వ తారీకు వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఈరోజుగణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం జరింది. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నవ రవిచంద్ర, ఊస వెంకట్రావు, మలిశెట్టి విజయలక్ష్మి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కలిగిరి సీఐను కలిసిన మాజీ మండల తెలుగు యువత అధ్యక్షుడు జాగర్లమూడి

విశాలాంధ్ర-కొండాపురం: కలిగిరి సీఐ వెంకట నారాయణ ను శనివారం గానుగపెంట పంచాయతీ టిడిపి నాయకులు మాజీ మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసులు కిలారి నరేంద్ర మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు కలిసి సత్కరించి.. సమస్యలు మీద చర్చించారు .

ఘనంగా వెంకయ్య స్వామి అరాధన మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు చిట్వేలి రోడ్డు రాపూరుసమీపంలోని తిక్కన పార్క్ వద్ద ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోనకు వెళ్లే సర్కిల్ వద్ద వెలసి యున్న భగవాన్ వెంకయ్య స్వామి అచల పూర్ణాశ్రమంలో 18వ ఆరాధనా మహోత్సవాన్ని నిర్భయంభా గౌరమ్మ ప్రత్యక్ష పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరిగింది. శనివారం ఉదయం 6 గం..అభిషేకం, 7గంలకు ప్రత్యేక పూజలు, 8 గంలకు తీర్ధ ప్రసాదాలు చేపట్టారు.అనంతరం భజనలతో స్వామి వారి ఉత్సవం, మద్యాహ్నం 12 గం లనుండి 4 గం ల వరకు అన్నివితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు కార్యక్రమాల్లో పాల్గొని స్వామి కృపా కటాక్షలు పొందారు. రాత్రి ఆలయంలో భజనల, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆలయ కమిటి సభ్యులు చెర్మన్ గౌరమ్మ స్వామి, కార్యానిర్వహకులు పూజారి విజయలక్ష్మి, కార్యదర్శి సింగం శేట్టి వేంకటే శ్వర్లు, సభ్యుల సహకారాలతో వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

ప్రభుత్వ ఫలాలు అర్హులందరికీ పారదర్శకంగా అందాలి : ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం మధ్యాహ్నం కందుకూరు మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.రాబోయే మార్చి వరకు తమ ప్రభుత్వం ప్రజలకు చేసే ప్రజా ఉపయోగ కార్యక్రమాలపై షెడ్యూలును ప్రకటించిందని ఆయన చెప్పారులి. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామ సీమలు పటిష్టంగా, సంపూర్ణ అభివృద్ధితో పరిఢవిల్లాలని ఆయన ఆకాంక్షించారు.వ్యవసాయ శాఖలో అందుబాటులో ఉన్న ఈ- క్రాఫ్ విధానము., ఉద్యాన శాఖకు చెందిన డ్రిప్ ఇరిగేషన్ తదితర పథకాలపై గత ప్రభుత్వం ఉదాశినత వహించిందన్నారు. నియోజకవర్గంలోని అంగన్వాడీ కేంద్రాలు బాధ్యతయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. గ్రామాల్లోని పలు రకాల సమస్యలను గ్రామాధికారులు, నాయకులు పరస్పర సమన్వయం, సహకారంతో పరిష్కరించుకుని గ్రామ సీమల అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. గత ప్రభుత్వంలో కందుకూరు మండలంలో హౌసింగ్ డిపార్ట్మెంట్ ద్వారా 54. ఇండ్లు మాత్రమే నిర్మించారని,

వాటికి ?.11 కోట్లు దాకా ఖర్చు చేశారని మిగతా 1150. మంది ఇల్లు కట్టుకోలేదని, వారిని లబ్ధిదారులుగా హౌసింగ్ డిపార్ట్మెంట్ వారు లిస్టులో చూపుతున్నారని, ఇండ్లు నిర్మించుకోని వారిని లిస్టు నుంచి తొలగించాలని, లేనియెడల వారు భవిష్యత్తులో ప్రభుత్వ ఇండ్లు పొందలేరని ఆయన హౌసింగ్ అధికారులకు సూచించారు. హౌసింగ్ వారు చేసిన తప్పుకు ప్రజలు బలి కావడం సబబు కాదన్నారు. విద్యుత్తు స్తంభాలకున్న పాత వైరింగ్ మార్చడానికి ?.600 కోట్లతో జిల్లాలో పనులు జరుగుతున్నాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి ప్రత్యేక శ్రద్ధతో ఈ పనులు వేగవంతం అవుతున్నాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి, ఎంపీపీ, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మర్రిపాడు ఇసుక పంపిణీ వివరాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలోని మర్రిపాడు ఇసుక నిల్వ కేంద్రంలో శనివారం 106 ఇసుక బుకింగ్ ఆర్డర్లు వచ్చినట్లు జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. నిల్వకేంద్రంలో 1022.5 మెట్రిక్ టన్నుల ఇసుకను వచ్చిన ఆర్డర్ల మేరకు సరఫరా చేయగా 30441 మెట్రిక్ టన్నుల నిల్వ ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇసుక పంపిణీకి సంబంధించి 13 ఫిర్యాదులు రాగా 13ను పరిష్కరించగా నూరుశాతం ఫిర్యాదిదారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన చెప్పారు. ఒక వాహనాన్ని సీజ్ చేసినట్లు చెప్పారు. మర్రిపాడు తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటుచేసిన బుకింగ్ కేంద్రం ద్వారా మాత్రమే ఇసుక ఆర్డర్ బుక్చేసుకుని ఇన్వాయిస్ కలిగినవాహనాలను మాత్రమే ఇసుక నిల్వ కేంద్రంలోకి అనుమతిస్తున్నట్లు చెప్పారు. ఒక మెట్రిక్ టన్ను ఇసుకను 370కు స్టాక్యార్డులో అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇసుకకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 0861-2943569కుసంప్రదించాలని ఆయన కోరారు.

అష్ట లక్ష్మీ దేవాలయంలో లక్ష కుంకుమార్చన

విశాలాంధ్ర -కావలి : నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి ఆధ్వర్యంలో జిల్లా మహిళా విభాగ నిర్వహణలో కోదనామ సంవత్సర శ్రావణమాస0 పురస్కరించుకొని “అమ్మవారి లక్ష కుంకుమార్చన” కార్యక్రమం. మంగళవారం ఉదయం పదిగంటల నుండి కొండాయపాలెం గేటు వద్ద అష్టలక్ష్మి దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరుగును. పై కార్యక్రమంలో భక్తులుకు ఉచిత పూజా సామాగ్రి అందజేయబడును.కావున జిల్లా నలుమూలల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పవిత్ర శ్రావణమాసంలో చేయు కుంకుమార్చన కార్యా క్రమము వల్ల కలుగు సత్ఫలితాలను పొంది అమ్మవారు కృపాకటాక్షములకు పాత్రులు కాగోరుచున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొను భక్తులు పంచపాత్ర, ఉద్దరిన్నే ,హారతి పళ్లెం తీసుకుని రావలెను. కార్యక్రమం అనంతరం అన్న ప్రసాదములు సేకరించాలన్నారు. ఆహ్వానించువారు బ్రాహ్మణ సేవా సంఘాల సమితి అధ్యక్షులు ఇనమన మొల్లూరు జయలక్ష్మి, కార్యా నిర్వహక అధ్యక్షులు గడ్డం విజయలక్ష్మి, కార్యదర్శి సురభి ఉమాదేవి, జిల్లా బ్రాహ్మణ సంఘాల సమితి ప్రధాన కార్యదర్శి ఇస్కపల్లి కామేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.

సహా చట్టంపై అవగాహన పెంచుకోవాలి: సామాజక వేత్త మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర -కావలి :సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అవనీతి ని నియంత్రించాలని లోక్సత్త ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు .. ప్రజా స్వామ్యం లో అధికారం సొమ్ము ప్రజలదని పాలనా సమాచార హోక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని పోరాడి సాధించుకున్నారు 2005 లో కేంద్ర ప్రభుత్వం ఈ సహా చట్టాన్ని తీసుకోరావడం జరిగిందన్నారు. ఈ చట్టం అమలు చేసి 18 సంవత్సరాలు అయిందని తెలిపారు ఈ సహ చట్టం ప్రకారం సెక్షన్ 4 , 1 బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కాత్యాలయం దగ్గర ఈ సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు .. అడిగిన సమాచారాన్ని పోరులకి 30 రోజుల్లో ఇవ్వాలన్నారు నిర్లక్ష్యం చేసిన .. జాప్యం చేసిని 25000 ల రూపాయల వరకు అపరాధ రుసుము వేయొచ్చు అన్నారు .. ఈ చట్టం అమలు జరపడం వలన పరిపాలన లో పారదర్శకత్వం ఏర్పడి అవినీతిని నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు.

చెంచులక్ష్మి ఆదిలక్ష్మీ సమేత నరసిం హస్వామివారికి తిరుచ్చి పల్లకి సేవ

విశాలాంధ్ర -రాపూరు : పెనుశిల లక్ష్మీనర సింహ స్వామికి శని వారం సందర్భంగా ఉదయం గం.4. అభిషేకం,గం.10.30.కి శ్రీవార్లకు కళ్యాణోత్సవం, సాయంత్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రధీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొదలగు కార్యక్రమాలు మరియు ఆలయ సిబ్బంది,ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె వి సాగర్ బాబు పర్యవేక్షనలో నిర్వహించారు.

రాధాసమేత గోపాలకృష్ణ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీ లోని బిట్ 3 సచి వాలయ పరిధి లోని మద్దెల మడుగు సర్కిల్ సెంటర్ ప్రక్కన వెలసి వున్న రాధా సమేత గోపాలకృష్ణ దేవాలయంలో ఈ నెల 26 వతేది సోమ వారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు కార్యనిర్వహకులు శ్రీకి రెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చేర్మన్ శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి తెలియజేసారు.ఈ సందర్భంగా శ్రీకీరెడ్డి మాట్లాడుతూ 26వ తేదీ సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజ లు నిర్వహించనున్నట్లు ఆలయంలో ముందురోజు ఆదివారం రాత్రి కోలాటం, పండర భజనలు, సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా ఉదయం అభిషేకం, చందనోత్సవ సేవ, ప్రత్యేక పూజలు, విశేష అలంకరణ, ఉదయం 10 గంటలకు కళ్యాణ మహోత్సవం, అదేవిధంగా మధ్యాహ్నం అన్నదానం తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. కావున భక్తాగ్రేసలెల్లరు పాల్గొని శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శంచుకుని స్వామి, అమ్మావార్ల కృపాకటాక్షాలకు పాత్రలు కాగలరని శశిధర్ రెడ్డి కోరారు.

దేవాలయంలో ప్రతి శనివారం అన్నదానం- బండి వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులోని మహావిష్ణువు అయ్యప్ప దేవాలయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తానున్నానంటు బండి వేణుగోపాల్ రెడ్డి ప్రతి శనివారం సేవలందిస్తున్నారు. వారి తాత కీర్తి శేషులు ఆలయ స్థల దాతలలో ఒకరైన బండి శంకర్ రెడ్డి,ఆలయ నిర్మాణందాతృత్వంలో వారి తండ్రి కీర్తీ శేషులు బండి కృష్ణారెడ్డి, వారి పినతండ్రి కీర్తీశేషులు జయరాంరెడ్డిల జ్ఞాపకార్ధం ప్రతి శనివారం మధ్యాహ్నం 100 మందికి అన్నదానం జూలై నుండి ప్రతి శనివారం నిర్వహించారు.

విద్యార్థులకు స్వీయ మదింపు -1 పరీక్షలు

విశాలాంధ్ర - కొండాపురం :జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు ఆగస్టు 27 నుంచి స్వీయ మదింపు మాదిరి పత్రాలు -1 పరీక్షలు జరుగ నున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సీఈఆర్టీ జారీ చేయబడ్డ ప్రశ్నా పత్రాలతో, ప్రైవేటు పాఠశాలల్లో వారు తయారు చేసుకున్న ప్రశ్న పత్రాలతో పరీక్షలు నిర్వహిస్తారు. 1 నుంచి 8వ తరగతి వరకు ఓఎంఆర్ విధానంలో పరీక్షలు ఉంటాయి. 9,10 విద్యార్థులకు సాధా రణ పద్ధతిలో పరీక్షలు నిర్వహిస్తారు. 27న ఓఎస్ఎస్సి పరీక్ష జరుగు తుంది.1-5 తరగతులకు 28న తెలుగు, 30న ఆంగ్లం, 31న గణితం, సెప్టెంబర్ 2న ఈవీఎస్ పరీక్షలు జరుగుతాయి. 6-10 తరగతులకు 28న తెలుగు, 30 న హిందీ, 31న ఇంగ్లీష్ , సెప్టెంబర్ 2 న గణితం, సెప్టెంబర్ 3న జనరల్ సైన్స్, సెప్టెంబర్ 4న సోషల్ పరీక్షలు జరిగే విధంగా టైం టేబుల్ విడుదలైందని ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

ప్రతిరోజూ సాయంత్రం 6నుంచి 9వరకు జీ తెలుగు సీరియల్స్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ముందుండే జీ తెలుగు మరో సర్రైజ్తో వస్తోంది. ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయ వంతంగా కొన సాగుతున్నసీరియల్స్ని ఇక నుంచి ఆదివారం కూడా సిద్ధమైంది. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీఆగస్ట్ 25 నుంచిఆదివారంకూడాప్రసారం అవుతాయి.చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, మా అన్నయ్య, నిండు నూరెళ్ళ సావాసం, మేఘసందేశం, పడమటి సంధ్యారాగం,త్రినయని సీరియల్స్ ఇకనుంచి ఆదివారం కూడా తమ అభిమానులనుఅలరిస్తాయి.చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సాయంత్రం 6 గంటలకు, మా అన్నయ్య 6:30 గంటలకు, నిండు నూరేళ్ళ సావాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంటలకు, పడమటి సంధ్యా రాగం 8 గంటలకు, త్రినయని 8:30 గంటలకు ప్రసారం కానున్నాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ఎంటర్టైన్మెంట్ ఈవారంనుంచేప్రారంభమవుతోంది.అశేష ప్రేక్షకాభిమానం పొందుతున్నఈఆరు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ ప్రేక్షకులను అలరించనున్నాయి. నాన్ స్టాప్ సీరియల్ ట్రీట్తో పాటు ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బ్లాక్ బస్టర్ హిట్ పిండం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ను కూడా అందిస్తోంది జీ తెలుగు. థియేటర్స్ లో విపరీతమైన రెస్పాన్స్ తెచ్చుకున్న ఈ సినిమా ఆకట్టుకునే కథ, కథనం, అద్భుతమైన తారాగణంతో బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు వస్తోంది.ఈ ఆదివారం నుంచి వారం వారం నాన్స్టాప్ సీరియల్స్తో పాటు సరికొత్త సినిమాలను ఆస్వాదించండి.

వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు గ్రామంలోని చెర్లోపల్లి రైల్వే గేట్ వద్ద వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం స్వామికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం ఆదిత్యాది నవగ్రహ పూజ, మహా గణపతి పూజ , స్వస్తి పుణ్యావాచనం, కలిశ ప్రతిష్ట పూజ, అనంతరం భారీ అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశారు, కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన ముంగర విజయభాస్కర్ రెడ్డి, విజయమ్మ దంపతులు కుమారుడు కార్తీక్ రెడ్డి లు వ్యవహరించారు.ఈ ఉత్సవాల్లో చుట్టు పక్కల గ్రామాల నుండి వందలాది భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

మారిన ఫోటోలు అప్లోడ్ బాధ్యతలు

విశాలాంధ్ర - కొండాపురం : ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల ఫోటోలు తీసి ఐఎంఎంఎస్ యాప్ లో అప్లోడ్ చేసే బాధ్యతలు హెచ్ఎం లకు తొలగించారు. ఇకనుంచి ఆ బాధ్యతలు సోమ, గురువారాల్లో సచివాలయం వార్డ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్, బుధ, శుక్రవారాల్లో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మరియు సభ్యులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు ఇందుకు సంబంధించిన సర్వే ఫారమును యాప్ నందు పూర్తి చేయవలసి ఉంటుంది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి నుంచి హెచ్ఎం లకు మార్గదర్శకాలు అందాయి. మరుగుదొడ్లు ఫోటోలు తీసే బాధ్యతలు తప్పించినా కొత్తగా బాధ్యతలు అప్పగించిన వారు సరైన సమయానికి ఫోటోలు యాప్లో అప్లోడ్ చేయక పోతే మాకు తప్పవని ప్రధానోపాధ్యాయులు వాపోతున్నారు.

అల్లూరు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు : చెర్లోపల్లి గ్రామ టిడిపి నాయకులు కల్లూరు సుమన్ తేజ సోదరి శాలిని మనుబోలు సిఆర్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో శనివారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు వివాహ వేడుకల్లో మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొమ్ము నవీన్ కుటుంబానికి సోమిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర -మనుబోలు : మండలంలోని చెర్లోపల్లి గ్రామ టిడిపి నాయకుడు కొమ్ము నవీన్ తండ్రి నాగేశ్వరావు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన నివాసానికి చేరుకొని నివాళులు అర్పించిన సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టిడిపి మండల అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి పొన్నూరు రామకృష్ణయ్య, మస్తాన్ నాయుడు, టిడిపి సీనియర్ నేత కలికీ వేణుగోపాల్ రెడ్డి మండల తెలుగు యువత అధ్యక్షులు పొన్నూరు అశోక్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలు సకాలంలో వేయించాలి : డాక్టర్ చంద్రశేఖర్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : మండలంలోని పోకూరు గ్రామంలో శనివారం ఉదయం పశు సంవర్ధక శాఖ, కందుకూరు డివిజన్. ఉప సంచాలకులు డాక్టర్ సిహెచ్ వి ఎస్. చంద్ర శేఖర్ రావు గారు ఓలేటి వారి పాలెం మండలంలో జరుగుచున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పర్యవేక్షిస్తూ పోకూరు గ్రామం సందర్శించారు.స్థానికం గా ఉన్న సవలం మాల్యాద్రి యొక్క డైరీ ఫాం సందర్శించి పలు సూచనలు ఇచ్చారు.తదుపరి పోకూరు పశు వైద్య శాల తనిఖీ చేశారు . పశు వైద్య శాలలో చికిత్స పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు .అలాగే పశు పోషకులకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించారు. పశు పోషకులు అందరూ తమ పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి అని తెలిపారు.పశు భీమా మినీ గోకులం పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . కార్యక్రమం లో మండల పశు వైద్యాధికారి డాక్టర్ పులి వంశీ లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ అనుపమ పశు సంవర్ధక సహాయకులు అశోక్, చౌడయ్య , మౌనిక, దినేష్ పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్లో విద్యార్థి మృతికి కారణమైన

అసలైన దోషులను శిక్షించండి -ఏపీ పేరెంట్స్ అసోసియేషన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలోనే అత్యధిక మంది విద్యార్థులు చేరిన ఉత్తీర్ణులైన జిల్లా పరిషత్ పాఠశాల. ఈ పాఠశాలలో సీటు దొరకడమే గగనం ఎన్నో అవార్డులు అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సస్పెన్షన్‌కు గురయ్యాడు. నాసిరకం నిర్మాణ పనుల పర్యవేక్షకులు విద్యాశాఖ, హౌసింగ్, ఉన్నతాధికారులు, రాజకీయ కాంట్రాక్టర్లు వీరికిపై వారు తప్పించుకున్నారు. ఇదే ఎప్పుడు జరిగే న్యాయం.కొత్త మెరుపుపాఠశాల పేరెంట్స్ కమిటీ బాధ్యుల్ని చేయ లేదు. కెఎన్ఆర్ ప్రభుత్వ పాఠశాల అదనపుగదుల నిర్మాణం ఉన్న గోడకూలి పేదవిద్యార్థి మృతి చెందిన సంగతి తెలిసిందే. నాసిరకం "నాడు- నేడు" పనులు జరపడంరక్షణ లేని కారణంగా విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ జరపాలని బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని విద్యార్థికుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని ది పేరెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపారు. బాధ్యులుగాపాఠశాల ప్రధానోపాధ్యాయుడుని సస్పెండ్ చేశారు.కంటి తుడుపుకు పాఠశాలలో "నాడు-నేడు "జన్మభూమి" పనుల తతంగం తెలిసిందే. ఏ పార్టీ అధికారంలో ఉంటే అపార్టీ నాయకులు కాంట్రాక్టర్ల ఆధీనంలో అజమాయిషిలో వారేచేయాలి. ఇది కాదంటే లేదంటే, రికార్డుల ప్రకారం పాఠశాల పేరెంట్స్ కమిటీ దానికి కన్వీనర్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు తూతూ మంత్రంగా ప్రశ్నించాలి. ప్రశ్నించే ధైర్యం తాము కట్టే పనులతో నిర్మించేపాఠశాల భవనాలపై పర్యవేక్షణ చేయాలనే ఆలోచన, విద్యార్థితల్లిదండ్రులకు లేక పోవడమే. ఉన్నతాధికారులు ఈరాజకీయపార్టీలనాయకులు ఆడుతున్న ఆటలు " నాడు నేడు " పనులపై విచారణ జరిపితేబలయ్యేది.ఇదిఎవరు కాదన్నా వాస్తవం. పర్యవేక్షణ చేయవలసిన విద్యాశాఖ ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులపై ఎందుకుచర్యలు తీసుకోరు నిర్మాణంలోఉన్నఅసంపూర్తిగా నిలిచి పోయిన పనుల వద్ద రక్షణ చర్యలుచే పట్టాలని ఆరోజు డిమాండ్ చేశాంఏమి చేపట్టారని నిగ్గదీస్తున్నాం. మీ విచారణ రిపోర్టు 26 పేజీలు బహిర్గతం చేయాలి. ఈ ఘటనపై తూతూ మంత్రంగా జరిపిన సమగ్ర విచారణ రిపోర్టు బహిర్గతం చేయండి. అని డిమాండ్ చేశారు. ఏవరేమన్నా ...మొత్తం జిల్లాలో జరిగిన "నాడు నేడు" పనులపై సమగ్ర విచారణ జరపాలి.నాసిరకం పనులు బాధ్యులైన వారు తప్పించు కుంటున్న ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలి. అసలదోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

కిషోర్ రత్నం తీర్థ స్కూల్లో ఘనంగా కృష్ణ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : స్థానిక మనుమసిద్ధి నగర్ లోని డాక్టర్ కిషోర్ రత్నం తీర్థ చిల్డ్రన్ హోమ్ స్కూల్లో శనివారం శ్రీ కృష్ణ జయంతి పండుగని పురస్కరించుకుంటున్న సందర్భంగా వేడుకను ఘనంగా నిర్వహించారు. తొలుత స్కూలులో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ స్కూలు ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, ఏవో సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకను విద్యార్థులతో కలిసి వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని, గోపికల వేషధారణతో విద్యార్థులు వేడుకలలో ఉత్సాహంగా, పోటా పోటీగా పాల్గొన్నారు. వేషధారణలో ఉన్న విద్యార్థులు చూపరును ఎంతో ఆకట్టుకున్నారు. సంస్కృతి, సాంప్రదాయాలను చాటేలా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు పాడిన పాటలు, నృత్యాలు విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేలా ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అన్నీ రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ స్కూలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను రాజకీయకోణంలో చూడవద్దు :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని మండలపరిషత్ అభివృద్ధికార్యాలయసమావేశం మందిరంలో శనివారం మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల సుజాతఅధ్యక్షతన నిర్వహించిన సాధారణసర్వసభ్యసమావేశానికి కావలిశాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన బిడ్డకుజన్మనిచ్చేది తల్లి అయితే, జ్ఞానాన్నిబోధించేది అంగనవాడి కేంద్రామని, ఎక్కడో, ఎవరో ఒక కార్యకర్త తప్పుచేసిందని అంగన్వాడీకేంద్రాలను రాజకీయ కోణంలోచూడకుండా గ్రామీణ ప్రాంతాలలోని అంగనవాడి కేంద్రాలనుసద్వినియోగం చేసుకోవాలన్నాడు. జిల్లాలో వ్యవసాయఉత్పత్తులు అధికంగా పండించే నియోజకవర్గం కావలి, కోవూరుఅని, నియోజకవర్గంలోని రైతులందరికీ సాగునీరుఅందించేదిశగా కావలి కాలువలో పూడికతీయించేందుకు ఐదుకోట్ల 25 లక్షలతో అంచనాలు తయారుచేయించామన్నారు. రైతులు, అధికారుల సమన్వయంతో ప్రతిచెరువుకు తాగునీరు, సాగునీరు అందిస్తామన్నారు. త్వరలోనే బిట్రగుంటకు ప్రధానసమస్య అయిన ఫ్లైఓవర్ అండర్ పాస్ పనులుమొదలుపెట్టి పరిష్కరిస్తామన్నారు. మండలంలో ఉన్నఅందరూసర్పంచులు ఎంపీటీసీలు ప్రభుత్వానికి సహకరిస్తే వారిగౌరవానికి ఎలాంటి భంగంవాటిల్లకుండా గ్రామాలను అభివృద్ధిచేసుకుందామని పిలుపునిచ్చాడు. పైకార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ వెంకటేశ్వర్లు కావలివ్యవసాయసహాయ సంచాలకుడు నాగరాజు, మండల పరిషత్ అభివృద్ధిఅధికారి వెంకట సుబ్బారావు, తాసిల్దార్ మలిశెట్టి సురేష్ బాబు, బిట్రగుంట ఎస్సైబోజ్యానాయక్, కార్యాలయ కార్యనిర్వాహణాధికారి గోవింద రావు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల్లో పనుల ప్రతిపాదనలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : జాతీయ ఉపాధి హామీ పథకం పనుల ప్రతిపదముల కోసం అధికారులు ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఒక్కో పంచాయతీలు అధిక సంఖ్యలో రావడం అందరిని విస్మయానికి గురిచేస్తుంది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత తొలిసారిగా పంచాయతీల వారీగా జాతీయ ఉపాధి హామీ పథకం పరిధిలోనికి వచ్చే పనులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. గత ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయలేదు. దీంతో ఆ పథకం పరిధిలో ఆయా పంచాయతీల లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు, సీనియర్ మెట్లు, ఆ గ్రామ అధికార పార్టీ నాయకులు చెప్పిన పనులను మాత్రమే జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేయడం జరిగింది. దీంతో కొన్ని గ్రామాలలో, స్థానికంగా ఉన్న సమస్యలను కూడా చేయలేదు. అలాగే జాతీయ ఉపాధి పథకం కింద శాశ్వత నిర్మాణ పనులకు మ్యాచింగ్ గ్రాంట్ కట్టాల్సి ఉన్నందున అలాంటి పనులను గతంలో చేయలేదు. దీంతో పంచాయతీలలో అనేక పనులు పేరుకుపోయాయి.అలాగే కేంద్రం నుండి వచ్చే ఆర్థిక సంఘం నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవడంతో పంచాయతీలకు ఆదాయం అంతంత మాత్రం కావడం, పంచాయతీ పరిధిలో వచ్చి ఆదాయం స్థానికంగా పంచాయతీలో పనిచేసే సిబ్బంది వేతనాలకు, తాగునీటి మోటార్ల రిపేర్లకు, బోర్లకు కూడా సరిపోయేవి కావు. దీంతో పంచాయతీలలో డ్రైనేజీ కాలవల్లో కూడా కనీసం మురుగు బయటకు తీసే పరిస్థితి కూడా లేక డ్రైనేజీ కాలువలో చెత్త పేరుకుపోయి అనేక పంచాయతీలు ఉన్నట్టు గ్రామ సభల్లో స్థానికులు అధికారుల దృష్టికి తీసుకొని రావడం జరిగింది. దీంతో గ్రామపంచాయతీల గ్రామసభలు జాతీయ ఉపాధి హామీ పథకం పరిధిలోనికి వచ్చే అనేక పనులను నోడల్ అధికారి చదివి వినిపించడంతో గ్రామ సభలకు వచ్చిన పంచాయితీ సర్పంచులు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు వారి వారి గ్రామాల్లోని వీధుల్లో ఉన్న సమస్యలను సైతం గ్రామ సభ దృష్టికి తీసుకుని వచ్చి అధికారులకు లిఖితపూర్వకంగా రాసి ఇవ్వడం జరిగింది. వచ్చిన ప్రతిపాదనలను గ్రామసభ ఆమోదించిఈ పనులను అదే రోజు ఆయా గ్రామపంచాయతీ అధికారులు ఆన్లైన్లో ఉన్నత అధికారులకు లిఖితపూర్వకంగా పంపించడం కూడా పంపించడం జరిగింది. అయితే ఒక్కొక్క పంచాయతీలు అధిక సంఖ్యలో పనులు ప్రతిపాదనలు రావడంతో ఏ మేరకు ఎన్ని పనులు జరుగుతాయో అన్న ప్రశ్న గ్రామస్తులను వెంటాడుతుంది.